

# ఖరీదైన న్యాయం

బి. పాండురంగ విఠల్

"చూడు బాబూరావు! నా ఫీజు కాలస్యమయినా ఆగుతాను. ఖర్చులు కూడా తెచ్చుకోలేకపోతే నేనేం చేసేది?" అంటున్న ప్లీడర్ని, కదుల్తున్న శవంలాగా వంగిపోయి, కుంగిపోయి వెళ్ళిపోతున్న బాబూరావుని సూసి నా గుండెలు కలుక్కుమన్నాయి.

శాలుగడుగులు గబగబా ఏసి బాబూరావు భుజమ్మీద మెల్లిగా సెయ్యేసి "రారా! కాఫీ తాగుదాం". అన్నాను. "ఏటంటాడు ప్లీడరు?" అడిగ్గాను ఓటల్లో.

బాబూరావు కళ్ళు సెమ్మగిల్లాయి. "అతని తప్పుమాత్రం ఏవుంది! రెండు సంవత్సరాల్నుంచీ ఫీజుకింద దమ్మిడీ యివ్వలేకపోయినా కాగితాలు మొహాన కొట్టి పొమ్మనలేదు. మహానుభావుడు. ఏదో నకళ్ళు అవీ తీయించాలట. ప్రస్తుతానికి అర్జంటుగా వంద రూపాయలైనా కావాలట. ఎక్కడ తెచ్చేది? నెలనెలా జీతం అందుకునే మధ్యతరగతి మనిషికే నెలాఖరు అయ్యేసరికి యిబ్బంది. అలాంటిది ఈ రెండేళ్ళుగా వుద్యోగంలేక, జీతంలేక, తిండిలేక, ఓపికలేక, మనశ్శాంతిలేక, నిద్రలేక యెలా బ్రతుకుతున్నామో మాకే తెలియదు" బొంగురుపోయిన గొంతుకతో అన్నాడు బాబూరావు.

"మొదటిదుంటే మిగిలినయన్నీ ఆటంతటయే ఒస్తాయిలే. యింతకీ ఈసాలైనా కేసు ఒక కొలిక్కి వొస్తాదంటాడా?" అడిగాను.

"ఏమో కోర్టుకెక్కినవాడూ, గాడిదనెక్కినవాడూ ఒకటే అని వూరికే అన్నారా! యూనియన్‌తో పూసుకొని తిరిగి నన్నాళ్ళా యజమానుల్ని ఖాతరు చెయ్యలేదు. ఆ కక్ష పెట్టుకొని పని చేతకాని వాడికి మిషన్ అప్పగించమంటూ ఆర్డరువేసి, అలాచేస్తే మిషన్‌కీ పనివాళ్ళకూ ప్రమాదం అని నేను వాళ్ళ ఆర్డరు ధిక్కరిస్తే- తలబిరుసుగా వాళ్ళను ధిక్కరించానని పన్లోనుంచి తీసిపారేశారు. సీదాగా వున్న ఈ కేసు తీర్పు యివ్వడానికి యిప్పటికే రెండేళ్ళయింది. యింకెన్నాళ్ళు పడుతుందో ఏవిటో!" నీరసంగా అన్నాడు బాబూరావు.

"మరి మీ యూనియన్ ఏటంటాది?" అన్నాను.

వాళ్ళ అవసరాలు వీళ్ళకూ, వీళ్ళ అవసరాలు వాళ్ళకూ ఎప్పుడూ వుండనే వుంటాయి. నాలాంటి ఒక్క అర్భకుడి కోసం యజమానుల్తో లక్షలావాదేవీలు వదులుకుంటుందా యూనియన్?" ఏడవలేక నవ్వాడు బాబూరావు.

"అయితే పోనీ - నీతోటి పనోళ్ళయినా....?

"హుం! తోటి పనివాళ్ళు!! - నేను పోతే నాక్రింది వాళ్ళు ఆ ఖాళీలో సర్దుకోవాలనే తపనతో కొట్టుకుంటున్నారు. మనిషి గోతిలో పడితే పీక్కుతినాలని ఎదురుచూసే నక్కల చందం - మిగిలినవాళ్ళంతా నాదే తప్పనీ, యజమానుల అడుగులకు మడుగులొత్తితే హాయిగా వుందువుకదా అని నా ముందూ, వెనకా విమర్శిస్తూనే వున్నారు. వాళ్ళల్లో కొంతమంది నన్ను తిరుగుబాటుకు ప్రోత్సహించినవాళ్ళే!" బాబూరావు కళ్ళలో అందరిమీదా అంతులేని అసహ్యం కనిపించింది.

"సరే ఈ వందా పీడరుకివ్వు! డబ్బులేక కేసు వొదులుకుంటె యెలాగ!" అంటూ వొందయిచ్చి "సరిపోద్దా?" అన్నాను.

"అలా యెప్పుడూ అడగకు. చాలడానికి అంతెక్కడ! ఇవాళింత తిన్నా రేపటికి అరగడుపే కాని. నీ నుంచి మాత్రం యింకా కోరను. ఇప్పటికే నీ ఋణం కొన్ని జన్మలవరకూ పేరుకుపోయింది" అన్నాడు బాబూరావు. ఆడి కళ్ళలో కదిలిన నీటి సుక్కల్లో ఒక సుక్క తకీమని నా సేతిమీద రాలింది. తుళ్ళిపడ్డాను.

"ఛఛ! ఎప్పుడూ అలాగనేసుకోకు. నా పరిస్థితి బాగోలేదు, లేకపోతే యింతకంటె ఎక్కువే సాయం సెయ్యగల స్తోమత నాకున్నాద. అందులో సేయితుడివి నీకు సెయ్యడం కూడా ఒక గొప్పేనేటి!" అని నవ్వేబోయాను. కానీ ఎందుకో ఎదవది నవ్వే రాలేదు.

"అవును అన్నట్టు. నీ కేసేవయింది! నీ డబ్బు నీకొచ్చేస్తుందా?" ఎంతో వుత్సాహంగా అడిగాడు బాబూరావు.

అంతవరకూ జేబులో ఖాళీ ఆడ్ని నిరాశతో నింపేస్తే, నేనిచ్చిన ఒందా జేబులోని ఖాళీని తరిమేసి, నిరాశన్ని జయించేసి తిరిగి వుత్సాహం కూడా కలిగించేసింది. ఆహా! డబ్బు మాత్యం పొగడ్డం ఎవులితరం!!!

"ఎటో అర్థం పర్థం గాకుండా తెగ తిప్పుతున్నారు. మాట్లాడితే వోయిదా లంటారు. ఎందుకో తెల్దు. డబ్బు నీళ్ళలాగ కర్సయిపోతున్నాదనుకో. మా కంపెనీ మేనేజరు మనదగ్గర మేసినంతకాలం నా అంత మంచి మేస్త్రీ లేడని తెగ పొగిడేశాడు. పోటీగా యీ మద్దినే నారోటు తగిలి మరింత మేత పడేసినరికి నన్ను తప్పించెయ్యాలని ప్లాను శాడు. అందుకే పాతికేల రూపాయల కాంట్రాక్టు పనీ పూర్తి సేసేదాకా వూరుకొని, తర్వాత ఆ మొత్తం బిల్లు డైరెక్టీగా నేబర్‌కి పేమెంటు సేసేశాడు దొంగనాయాలు. అంతకుముందు పెతీపనీ నేనే ముందుగా నేబర్‌కి పేమెంటు సేసేసి, తర్వాత బిల్లెట్టుకొనేవోడ్ని. ఒక్కసాలే బిల్లంతా తీసుకొనేవోడ్ని. అలాగె నొన్ని ఏళ్ళయిపోనాది. ఈ పాలి మాత్రం ఆ కూలి ఎదవలు నా దగ్గరా ముందే కూలు తీసేసుకున్నారు. అసలాడెవడంట నాకు తెలవకుండా నేబర్‌కి డైరెక్టీగా పేమెంటు సేసేడానికి! నానేం ఎర్రి ఎదవనా? నేబర్‌కి ఎప్పుడెంత యిచ్చిందీ గుమాస్తా నెట్టి టాంపు కాయితాల మీద ఏలిముద్ర లేయించాను. అయన్నీ సూసి ఆడి గుండెలు గుభేలుమన్నాయి. పీడరుగూడా అయిసూసి "నువ్వు సదూకోకపోయినా మినిస్ట్రీ అంత తెలివునోడివోయ్! మనవే గెలుస్తాం." అని జెబ్బసరిశాడనుకో - అయితేటో ఆలీసవయిపోతున్నాదేటి సెయ్యాల!" నా బాదంతా ఆడిముందు కక్కేశాను.

అయాలలాగ యిద్దరం యిడిపోయాం.

* * *

ఇంకో యేడు గడిసిపోయింది. గడించుకున్న డబ్బంతా కేసుకి కరుసయిపోయి సరిగ బాబూరావుకి యెక్కువ సాయం సెయ్యలేకపోయాను.

అయాల నా మనసంతా సంతోసంతో

# వీడు

వీడు వార్తాపత్రికలా
సులువుగా, అడ్డదిడ్డంగా
చిరుగుతాడు.

వీణ్ణి అతికించటం
అసాధ్యం.

వీడు నిలువుగా
పై నించి
క్రిందిదాకా
చిరుగుతాడు.

వీణ్ణి సరిచెయ్యటానికి
అవతలి వేపు
ముక్క చించేశారు.
కాని అవతలివేపే
పొడుగ్గా వుంది.

వీడు వేలాడ పడిపోయి
తునకలు తు న క లుగా
విడిపోతున్నాడు.
వెన్నెముక చుట్టూ
కాస్త కాగితం మినహా.

నాలిక చీలికలు మిగిలాయి
కాని నోరు చివికిపోతోంది.

అప్పుడు
'సిద్ధాంతాన్ని' పట్టుకొచ్చి
గొంతులో దిగ్గొట్టి
పేపరు గుజ్జుని
శుభ్రంగా తుడిచారు.

(పోలిష్ కవి రోజ్‌విచ్‌కి
ఇస్మాయిల్ తర్జుమా)

---

ండిపోయింది. గెంతు లేసీశాను. కార్న పీటంటే నేను కేసు గెలిసీశాను. నా బిల్లు మరియాదగా నాకే పేమెంటు సేసెయ్యాలని తీసుపిచ్చేశారు. బోర యిరుసుకుంటూ కంపెనిలో అడుగెట్టాను.

మేనేజరు నన్నుసూసి నవ్వాడు. "ఏం ట్రోయ్ మేస్త్రీ! కేసు గెలిచావని గెంతు లేసుకుంటూ వచ్చేశావా! సెబర్కే. నీకూ రెండుసార్లు డబ్బివ్వడానికి మే మేం దద్దమ్మలమనుకున్నావా? ఈ కోరు కాక పోతే- హైకోర్టుంది. అక్కడ కల్సుకో- గెటవుట్!" అంటూ యిరగబడి నవ్వాడు మళ్ళీ.

నా నా ళ్ళు పటుక్కుమని యాయి. అయిదరాబాదు ఎళ్ళి మళ్ళీ ఆడిమీద కేసు నడిపించాలంటే నా తరవా! ఇప్పటికే గడించిందంతా వూడ్చి పెట్టేశాను. ఒకేల ఎల్లి అక్కడ గెల్సినా ఆడు యింకా పైకి ఎత్తె ఏటి సెయ్యాల? నాయం నావైపే వున్నాది. గాని అది అందుకోడం కర్సుతో పని అయిపోయింది. యింత ఖరీదైన నాయం నేను కొనుక్కోగలనా?

నా బాద ఎవులితోనన్నా సెప్పుకుందా మంటె ఎవులూ నేరు. అందరూ ఏటో కొంపలు మునిగిపోతున్నట్టు ఎటో తిరుగు తుంటారెప్పుడూ. ఆ ఘనంలో ఒక్కడ్నయిపోయాను.

ఠకీమని నాకు బాబూరావు గేపకానికొచ్చాడు. శాల్రోజులైపోయిం దాడ్ని సూసి. ఆడికేసు ఏమైందోకూడా నాకు తెలవలేదు. సూసినట్టూ వుంటాది. మంచీ సెడ్డా కనుక్కున్నట్టూ వుంటాది. నా బాదా సెప్పుకోవచ్చు.

బస్సెక్కి ఆడింటిదగ్గర దిగాను. గుమ్మంలోకి అడుగెట్టి గటుక్కుమన్నాను.

బాబూరావున్నాడు- గానీ పీనుగ్గా కాదు. యీదిగుమ్మంలో ఆడి శవాన్ని పడుకో బెట్టారు. తల దగ్గర దీపవూ లేదు. శవం మీద కప్పడానికి బట్టా లేదు

"పేదవాడి కోపం పెదివికి చేటు. కొండతో పొట్టేలు ఢీకొడితే ఏంటవుద్ది? మా నాన్న చచ్చిపోలేదు న్యాయం చెయ్య వల్సిన అధికార్లు యజమానుల జేబుల్లో పడిపోయి అన్యాయం చేస్తే- న్యాయం చెప్పవలసిన అధికార్లు ఆలస్యం చేసేసి మా నాన్నని చంపేశారు" అని భోరుమన్నాడు బాబూరావుకొడుకు నన్నుచూసి.

జేబీలోవున్న నోట్లు తీసి ఆ కుర్రోడి సేతిలోపెట్టి. నాపై మీద తువ్వాలుతీసి బాబూరావు శవం మీద కప్పి గబుక్కున ఎనక్కి తిరిగి వొచ్చేశాను. లేకపోతే బోరున నేనూ ఏడ్చేస్తానేమో అనిబయ్యం.

ఖరీదైన నాయం కొనుక్కోలేక నేను అన్యాయం అయిపోయాను. మరి బాబూ రావు క్కావలసిన నాయం కరీదెంత? ఆడి పీణవా?

ఏంపోగానీ - పెతి రోజూ ఎన్నో బాదల్తో సచ్చిన బాబూరావు గురించి ఎప్పుడూ ఏడవలేకపోయిన నేను- ఏ బాదా లేకుండా హాయిగా పడుకున్న బాబూరావు శవాన్ని సూసి ఏడుస్తున్నాను- యిసిత్రంగా లేదూ....!

★

MSCO
మీ మనసుల్ని మురిపించే మంచి పుస్తకాలు
MSCO క్రౌన్ సీరీస్




వెల: 4/-

త్రికరణశుద్ధిగా నీడనిచ్చి కాపాడటానికి ప్రయత్నించిన నన్ను తిరస్కరించావు- విధిలేక జయపాల్‌కి గర్ల్‌ఫ్రెండ్‌గా బతుకుతున్న వేద ఆవేదన జయపాల్ ప్రవర్తన వల్ల ఆ ఆవేదనే కోపంగా మారి అతన్నే గెటవుట్ అంది. కోపంతోపాటు, స్నేహసహనాలు మనసుల్ని ఎలా లోబరుచుకుంటాయో మనోజ్ఞంగా తెలియజెప్పిన నవల..

గర్ల్‌ఫ్రెండ్

మీ దగ్గరలో నున్న విక్రేతలు నడగండి! లేదా మాకు రాయండి!

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్
సికిందరాబాద్-500003